RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం । 17 । జూలై । 2026

# ఖాజీపూర్‌లో ఇసుక క్వారీ రద్దు చేయాలని గ్రామస్తుల నిరసన

**పాల్గొన్న మాజీ మంత్రి గంగుల**

**క్వారీ రద్దు చేయకుంటే కరీంనగర్‌లో ఆందోళన**

**ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి**



**కరీంనగర్/కొత్తపల్లి, జులై 16 (తెలంగాణ వాణి)**

కొత్తపల్లి మండలం ఖాజీపూర్‌లో ప్రభుత్వం అనుమతించిన ఇసుక క్వారీ వ్యవహారం చిలికి చిలికి గాలివానలా మారుతోంది.ఇసుక అక్రమ తరలింపుతో సాగు,తాగు నీటి ఎద్దడి ఎదురవుతోం దని గ్రామస్థులు ఆందోళన చెందుతుండగా,వారికి మద్దతుగా మాజీ మంత్రి గంగుల కమలాకర్ రంగం లోకి దిగారు.గురువారం ఖాజీపూర్ ప్రధాన రహదా రిపై గ్రామస్థులతో కలిసి ఆయన బైఠాయించి నిరసన తెలిపారు.పంట పొలాలు ఎడారిగాఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఖాజీపూర్‌లో ఇసుక నిల్వ లు పుష్కలంగా ఉండటం తో చుట్టుపక్కల గ్రామాలకు సాగు,తాగునీటికి ఎటు వంటి ఇబ్బందులు లేవని, కానీ ప్రభుత్వం క్వారీకి అనుమతులివ్వడంతో పరిస్థితి దారుణంగా మారిం దని మండిపడ్డారు.ప్రభు త్వం మట్టి తరలింపునకు అనుమతులిస్తే,కాంట్రాక్టర్లు మాత్రం ఇసుకను యథేచ్ఛ గా తరలిస్తున్నారని ఆరో పించారు.దీనివల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతు న్నాయని,ఫలితంగా ఖాజీ పూర్‌తో పాటు ఎలగందుల, బద్దిపల్లి,నాగులమల్యాల గ్రామాలు ఎడారిగా మారు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల నార్లు ఎండి పోయి,సాగునీరు అందక అల్లాడుతున్నారని పేర్కొ న్నారు.అధికారుల నిర్లక్ష్యంపై హెచ్చరిక క్వారీ వల్ల కలిగే ఇబ్బందులను ఇప్పటికే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని ఆయన విమర్శించారు.రైతుల ప్రయోజనాల కంటే ఆదాయానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆరోపించారు.తన స్వంత వ్యవసాయ పొలం కూడా సాగునీరందక ఎండిపోయిం దని చెప్పిన గంగుల గ్రామ స్తుల కోసం ఎన్ని కేసులైనా ఎదుర్కోవడానికి సిద్ధమని స్పష్టం చేశారు.వెంటనే ఇసుక క్వారీని నిలిపివేసి, అక్కడ ఉన్న లారీలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి కరీంనగర్‌లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తా మని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు రాకుండా చూస్తానని ఆర్డీవో వచ్చి హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని విరమించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**- బీపీ, షుగర్ పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ**



**కొత్తగూడెం, జూలై 16 (తెలంగాణ వాణి)**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో గురువారం వి కే సీఎం ప్రాజెక్టు ప్రభావిత, పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ధన్బాద్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో వైద్య నిపుణులు గ్రామ ప్రజలకు రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధులకు పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచిత మందులు అందజేశారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ లలిత కుమారి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపి ఇలాంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. సింగరేణి సంస్థ ప్రజల ఆరోగ్య సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధన్బాద్ గ్రామపంచాయతీ సర్పంచ్ జ్యోతి, సీనియర్ అండర్ మేనేజర్ విజయ గిరి, ఏఐటీయూసీ రిప్రెజెంటేటివ్ మేంగన్ రవి, ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ గోపు కుమారస్వామి, ఇతర వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐటిఐలో ఉచిత కంటి వైద్య శిబిరం

**100 మందికి కంటి పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ**

**కొత్తగూడెం, జూలై 16 (తెలంగాణ వాణి)**

కొత్తగూడెంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ లో ప్రిన్సిపాల్ జి. రమేష్ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ కొత్తగూడెం సహకారంతో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, కంటి సమస్యలను ముందుగానే గుర్తించి ఉచిత చికిత్స అందించడమే ఈ శిబిరం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.నేత్ర వైద్య నిపుణులు డా. రవిచంద్ర ఎం .ఎస్. శిబిరంలో పాల్గొని సుమారు 100 మంది విద్యార్థులు, సిబ్బందికి కంటి పరీక్షలు చేశారు. దృష్టి లోపం, కంటి ఇన్ఫెక్షన్, కంటి అలసట వంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా మందులు అందజేశారు. తీవ్రమైన సమస్యలు ఉన్నవారికి తదుపరి చికిత్స కోసం సూచనలు, రిఫరల్ ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి. రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇలాంటి ఉపయోగకరమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన లయన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఐ.టి.ఐ అధ్యాపకులు, సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు, వాలంటీర్లను ప్రిన్సిపాల్ అభినందించారు.

# కల్వర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె

**అశ్వరావుపేట ఆర్సి జూలై 16 (తెలంగాణ వాణి)**



దమ్మపేట మండలంలోనీ జగ్గారం గ్రామపం చాయ తీలో ఎమ్మెల్యే జారె ఆది నారాయణ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జగ్గారం పరి ధిలోని గల ప్రధాన రహ దారి వద్ద రూ.25. లక్షల వ్యయంతో నిర్మించబోయే కల్వర్ట్ నిర్మాణాలకు శంకు స్థాపనలు చేశారు అనం తరం పట్వారిగూడెం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన చెలికాని రంగారావు దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసివారి కుటంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**అమృత్ పనులు వేగవంతం చేయాలి**

**వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యత**

**సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి శుక్రవారం డ్రైడే**

**సూపర్ ఎల్‌నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ**

**పంటల సాగుకు ప్రోత్సహించాలి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**




**కరీంనగర్, జూలై 16:(తెలంగాణ వాణి ప్రతినిది)**

రాష్ట్రంలో తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తాగునీటి సరఫరా, సీజనల్ వ్యాధుల నియంత్రణ, విద్యాశాఖ, సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై ఆయన గురువారం హైదరా బాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరె న్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అశ్విని తానాజీ వాకడే ఈ వీడియో కాన్ఫరె న్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ సంజయ్ జాజు మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వానికి తాగునీటి సరఫరా అత్యం త ప్రాధాన్యత అం శమని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా తాగునీరు అందేలా అన్ని ప్రాజెక్టుల్లో తాగునీటికి అవసరమైన నీటి మట్టాలను తప్పని సరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశిం చారు.పట్టణ ప్రాంతాల్లో అమృత్ పథకం కింద చేపట్టిన తాగు నీటి సరఫరా పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు.వీబీజీఆర్ఏఎంజీ కార్య క్రమంలో భాగంగా వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలకు అత్యధిక ప్రాధా న్యత ఇవ్వాలని తెలిపారు.ప్రతి గ్రామంలో పడే ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టేలా ఇంకుడు గుంతలు, చెక్‌డ్యాంలు,ఇతర నీటి సంరక్షణ పనులను సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశిం చారు.కాలానుగుణ వ్యాధుల నివారణకు స్థానిక సంస్థలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించిన సీఎస్, ప్రతి శుక్రవారం గ్రామాలు, పట్టణాల్లో డ్రైడే కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని చెప్పారు. నీటిని నిల్వ ఉంచవద్దు అనే అంశంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ, దోమల నివారణ, పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహిం చాలని ఆదేశించారు.విద్యాశాఖకు సంబంధించి విద్యార్థులకు అందించాల్సిన యూనిఫాంలలో కనీసం ఒక జతను ఆగస్టు 15 నాటికి తప్పనిసరిగా పంపిణీ చేసేలా జిల్లా స్థాయిలో కార్యా చరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచిం




చారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని,ఆయా పంటలకు అవసరమైన విత్తనాలను ముందుగానే సిద్ధంగా ఉంచి రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సం బంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని, సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశిం చారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రణాళిక అధికారి దత్తరామ్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ,బిసిడిఓ అనిల్ ప్రకాష్ జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ డీఎస్ఓ నర్సింగరావు గ్రామీణ నీటి సరఫరా శాఖ ఈఈతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో వైభవంగా జగన్నాథుని రథయాత్ర

**- రథాన్ని లాగిన మాజీ మంత్రి గంగుల కమలాకర్**





**కరీంనగర్, జులై 16 (తెలంగాణ వాణి)**

కరీంనగర్ నగరం గురువారం జై జగన్నాథ నామస్మరణతో మార్మోగింది. మహాశక్తి ఆలయం నుంచి శ్రీ పూరి జగన్నాథ స్వామివారి రథయాత్ర అంగరంగ వైభవంగా ప్రారం భమైంది. స్వామివారిని దర్శించుకు నేందుకు వేలాది మంది భక్తులు తరలిరావడంతో నగరం ఆధ్యాత్మిక శోభను సంతరిం చుకుంది.ఆధ్యాత్మిక వాతావరణంలో రథ యాత్రకు ముందు ఆలయంలో వేదపండితులు ప్రత్యేక పూజలు,వేదమం త్రోచ్చార ణల మధ్య స్వామివారికి మహామంగళహారతి నిర్వ హించారు.అనంతరం సుందరంగా అలంకరించిన రథంపై జగన్నాథుడు, బలభద్రుడు,సుభద్రాదేవిని ఉంచి ఊరేగింపు చేపట్టారు. డప్పు చప్పుళ్లు,మంగళ వాయిద్యాలు,కోలాట ప్రద ర్శనలు,కొల్లాపూర్ బ్యాండ్ సంగీతం నడుమ సాగిన రథయాత్ర భక్తులను పరవ శింపజేసింది.మార్గమధ్యలో భక్తులు పూల వర్షం కురిపి స్తూ స్వామివారికి హారతు లు సమర్పించారు.పాల్గొన్న మాజీ మంత్రి గంగులఈ కార్యక్ర మంలో మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలా కర్ పాల్గొ న్నారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన,రథాన్ని స్వయంగా లాగారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ జగన్నాథుని కృపా కటాక్షా లు ప్రజలందరిపై ఉండాల ని,అందరూ సుఖశాంతు లతో వర్ధిల్లాలని ఆకాంక్షిం చారు.మహాశక్తి ఆలయం నుంచి మొ దలైన ఈ రథ యాత్ర లేబర్ అడ్డా,మంక కమ్మతోట, గీతాభవన్, బస్టాండ్,వెంకటేశ్వర ఆలయం మీదుగా నగర వీధుల గుండా సాగింది. యాత్ర చివరలో నిర్వాహ కులు భక్తులకు మహాప్ర సాదం,అన్నదాన కార్యక్ర మాలను ఏర్పాటు చేశారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ ఉత్సవంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొని పునీతుల య్యారు.

# జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ మజీద్‌కు దైద రవీందర్ శుభాకాంక్షలు



**నకిరేకల్, జూలై 16 (తెలంగాణ వాణి):**

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మహమ్మద్ అబ్దుల్ మజీద్‌ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ గురువారం తన నివాసంలో శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్లపాటి రవీందర్ రెడ్డి, బీరోలు ఉపేందర్ రెడ్డి, మహమ్మద్ యూసుఫ్, వంటపాక నక్షత్ తదితరులు పాల్గొని మహమ్మద్ అబ్దుల్ మజీద్‌కు అభినందనలు తెలిపారు.

# అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదు

**బీఆర్ఎస్ నేత నవతన్**




**కొత్తగూడెం, జూలై 16 (తెలంగాణ వాణి)**

అక్రమ అరెస్టులకు, నిర్బంధాలకు భయపడే ప్రసక్తే లేదని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నేత నవతన్ స్పష్టం చేశారు.గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎందుకంత భయమని ప్రశ్నిం చారు. చేసే పని సక్రమంగా చేస్తే మంత్రులు ఎందుకు భయపడా లని అన్నారు. అరెస్టు చేయాల నుకుంటే చేయమని, అలాంటి బీఆర్ఎస్ఆర్మీకోసంఇంకా బలం గా పోరాడతామని తెలి పారు. ఏది ఏమైనా తమను ఎవరూ అడ్డుకోలేరని నవతన్ పేర్కొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో ఏంటి ఈ దారుణం.. గిరిజన ప్రజలంటే అంత చులకనా ?

**- నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్లు, నర్సులపై చర్యలు తీసుకోవాలన్న బానోత్ దుర్గాప్రసాద్**

**కొత్తగూడెం, జూలై 16 (తెలంగాణ వాణి)**

జిల్లా కేంద్రంలోని రామవరంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ మహిళ నిలుచున్న చోటే ప్రసవించడం ప్రభుత్వ వైద్య సిబ్బంది నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం ఆయన రామవరం మాతా శిశు ఆరోగ్య కేంద్రం వద్ద మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ జిల్లా కావడంతో ఇక్కడ అత్యధికంగా గిరిజన, పేద ప్రజలు నివసిస్తున్నారని తెలిపారు. అలాంటి ప్రాంతంలో వారికి అందాల్సిన వైద్యం కూడా అందకుండా డాక్టర్లు, నర్సులు నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.ములకలపల్లి మండలానికి చెందిన ఓ గర్భిణీ మహిళ తీవ్రమైన పురిటి నొప్పులతో రామవరం మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి రాగా, డాక్టర్లు, నర్సులు తమ సెల్‌ఫోన్లలో మునిగిపోయి నిర్లక్ష్యం వహిం చారని ఆరోపించారు. ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఆ




మహిళ నిలుచున్న చోటే ప్రసవించడంతో నవజాత శిశువు నేలపై పడి తీవ్ర గాయాలయ్యాయని చెప్పారు. పక్క బెడ్‌లోని మహిళలు బిగ్గరగా కేకలు వేసిన తర్వాత నిదానంగా వచ్చిన నర్సులు శిశువును తీసుకెళ్లి ఐసీయూలో ఉంచారన్నారు. ఈ నిర్లక్ష్యంపై స్థానికులు ప్రశ్నించగా మేమింతే, మీరేం చేసుకుంటారో చేసుకోండి అని సమాధానం ఇవ్వడం దారుణమన్నారు.ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బానోత్ దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు.

# రెగ్యులరైజేషన్ జీవో ఉన్నట్టా! లేనట్టా?

**76 జీఓ కొనసాగుతుందా ?**

**కొత్తగూడెం కార్పొరేషన్‌గా మారాక పట్టాల విషయం మర్చిపోయారా ?**

**కార్పొరేషన్ పరిధిలో 12 వేల మంది ఇళ్ల యజమానుల ఆందోళన**

**ఇంటి పట్టాల భరోసా ఏది?**

**కొత్తగూడెం, జూలై 16 (తెలంగాణ వాణి)**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో నివాస ముంటున్న వేలాది ఇళ్ల యజమానులు తమ ఇళ్లకు పట్టాలు వస్తాయనే ఆశతో ఎదురుచూస్తున్నారు. కానీ కొత్తగూడెం కార్పొరేషన్‌గా మారిన తర్వాత ఆ ప్రక్రియ ఏమైందో అర్థం కాక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి యాజ మాన్యంలోని 141, 142, 143 సర్వే నెంబర్ల భూముల్లోఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్న యజమానులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెగ్యులరైజేషన్ పట్టాలు ఇస్తామని అప్పటి పాలకులు హామీ ఇచ్చారు. ఈ మేరకు 2005లో 373 జీవో జారీ చేశారు. ఆ జీఓ ప్రకారం 100 గజాల లోపు స్థలంలో ఇల్లు ఉన్నవారికి ఉచితంగా, 200 గజాల లోపు ఉన్నవారికి గజానికి



రూ.8.50 చొప్పున, అంతకు మించి ఉన్నవారికి మార్కెట్ రేటు ప్రకారం చెల్లించాల్సి ఉంటుంది. వ్యాపార ప్రాంతాల్లోని ఇళ్లకు గజానికి రూ.15 నిర్ణయించారు. ఈ మేరకు పాత మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 12 వేల మంది దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సుమారు 5 వేల మందికి పట్టాలు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఈ ప్రక్రియ పెండింగ్‌లో పడింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం 76 జీవో జారీ చేసి ప్రక్రియను కొనసాగించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేస్తుందంటూ రెవెన్యూ అధికారులు చెబుతూ రావడంతో ప్రక్రియ మందగించింది. ఇటీవల గ్రేడ్-1 మున్సిపాలిటీగా ఉన్న కొత్తగూడెంను కార్పొరేషన్‌గా ప్రకటించడంతో ఇప్పుడు రెగ్యులరైజేషన్ పట్టాలు వస్తాయా? 76 జీవో కొనసాగుతుందా? అనే సందేహాలు ఇళ్ల యజమానులను వెంటాడుతున్నాయి. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లాలని స్థానికులు కోరుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పట్టాల ప్రక్రియ ఎందుకు ఆగిపోయింది? ఉన్న సమస్యలు ఏమిటి? వాటిని పరిష్కరించి శాశ్వత ఇంటి యాజమాన్య హక్కులు కల్పిస్తే చరిత్రలో ఎమ్మెల్యే పేరు నిలిచిపోతుందని పలువురు అభిప్రాయపడుతున్నా అదేవిధంగా రెవెన్యూ శాఖ మంత్రి సుపరిచితులే అయినా కొత్తగూడెం సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లేవారు లేకపోవడం వల్లే ప్రక్రియ నిలిచిపోయిందనే చర్చ కూడా జరుగుతోంది. సీఎం పర్యటనను సద్వినియోగం చేసుకుని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని, అలాగే కొత్తగూడెంలో పారిశ్రామిక ప్రాంతం ఏర్పాటుపై దృష్టి పెడితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి నగర అభివృద్ధికి తోడ్పడుతుందని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం | 17 | జూలై | 2026

# వైటీపీఎస్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ భారీ నిరసన

**- టీఎస్పీఈ జేఏసీ పిలుపుతో ఉద్యోగుల ఆందోళన**

**- ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్**




**పాల్వంచ, జూలై 16 (తెలంగాణ వాణి)**
తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లోని ఏ హెచ్ పీ, సీ హెచ్ పీ విభాగాల ప్రైవేటీకరణ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ గురువారం కేటీపీఎస్ స్టేజ్‌లో 20వ రోజు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ వద్ద పెద్ద ఎత్తున సమావేశమైన ఉద్యోగులు ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు, ఆర్టిసన్లు పాల్గొన్నారు. విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణ వల్ల ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడటమే కాకుండా, ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల సామర్థ్యం, భద్రత, ప్రజా ప్రయోజనాలు దెబ్బతింటాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన, విశ్వసనీయమైన, నిరంతరాయ విద్యుత్ సేవలు అందించాలంటే ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలను మరింత బలోపేతం చేయాలని వారు స్పష్టం చేశారు. వైటీపీఎస్ లోని ఏ హెచ్ పీ, సీ హెచ్ పీ విభాగాల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, ఉద్యోగుల ప్రయోజనాలు, సంస్థ భవిష్యత్తు, రాష్ట్ర విద్యుత్ రంగ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో టీఎస్ పీఈ జేఏసీ చైర్మన్ రాజేందర్, కన్వీనర్ ఎస్.కె. యస్మీన్, జేఏసీ నాయకులు ఉమామహేశ్వర రావు, బ్రహ్మాజీ, రాజేష్, మహేష్, రఘువీర్, డోలి శ్రీనివాస రావు, రాధాకృష్ణ, కేశబోయిన కోటేశ్వరరావు, సీతారామిరెడ్డి, తిరుపతి, వెంకటేశ్వర్లు, నరసింహారావు, సయ్యద్, భాగ్యరాజు, పావని, లక్ష్మి, రిజ్వానా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. నిరసన కార్యక్రమం పూర్తిగా శాంతియుత వాతావరణంలో విజయవంతంగా జరిగింది.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలి

**ఎన్నికల అధికారులకు, బిఎల్ఏలకు ప్రజలు సహకరించాలి**

**ఓటు హక్కు ద్వారానే ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం**

**కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**





**చుంచుపల్లి, జూలై 16 (తెలంగాణ వాణి)**
రాష్ట్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. కొత్తగూడెంలోని తన నివాసం చుంచుపల్లి మండలం విద్యానగర్లో గురువారం ఆయన తన ఎన్యుమరేషన్ పత్రాన్ని స్వయంగా నింపి అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ విజయవంతం కావడానికి ఎన్నికల అధికారులకు, బిఎల్ఏలకు ప్రజలందరూ పూర్తిగా సహకరించాలని కోరారు. అలాగే రాజకీయ పక్షాలు, ఆయా పార్టీల తరపున నియమితులైన బిఎల్ఏలు కూడా ఈ ప్రక్రియలో చురుగ్గా పాల్గొని సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ప్రతి పౌరునికి ఓటు హక్కు అనేది అత్యంత విలువైన ఆయుధమని, దేశ భవిష్యత్తును నిర్ణయించే బాధ్యత ఓటుపైనే ఆధారపడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు జాబితాలో తప్పులుంటే సవరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జనార్ధన్, ఆర్ఐ జి నరసింహారావు, విఆర్వోలు బాలాజీ, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ పై అదనపు కలెక్టర్ రివ్యూ






**కొత్తగూడెం, జూలై 16 (తెలంగాణ వాణి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల ఒకటవ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరుగుతున్న ఆపరేషన్ ముస్కాన్ - 12 లో మొదటి పదిహేను రోజుల రెస్క్యు పూర్తి కావడం తో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా, ఇతర జిల్లా విభాగాల అధికారులతో అదనపు కలెక్టర్ లోకల్ బాడిస్ విద్యచందన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత పదిహేను రోజులు గా నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ స్పెషల్ డ్రైవ్ లో ఎంత మంది బాల కార్మికులకు విముక్తి కలిగించారు ,ఎన్ని కేసులు నమోదు అయ్యాయి, ఎంత మంది బాల బాలికలను రెస్క్యు చేయడం జరిగింది అనే అంశాలపై అధికారులతో పూర్తి సమాచారం తెలుసుకున్నారు. చైల్డ్ మ్యారేజ్ కేసులు, చైల్డ్ లేబర్ కేసులు రిపోర్ట్ అయిన వెంటనే యఫ్ఐఆర్ నమోదు చేసి, భాదిత బాల బాలికలకు కౌన్సిలింగ్ ఇచ్చి పునరాసం కల్పించాలని అధికారును ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా ఆపరేషన్ ముస్కాన్ 12 రిపోర్ట్ కు సంబంధించిన పూర్తి రిపోర్ట్ ను కలెక్టర్ కు అందచేసి బుధవారం వరకు ఉన్న రిపోర్ట్ ఆధారం గా మరో పదిహేను రోజులు కుడా లైన్ డిపార్ట్మెంట్ లో అందరు పని చేసి రాష్ట్ర స్థాయి లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ను ఆపరేషన్ ముస్కాన్ స్పెషల్ డ్రైవ్ లో మంచి ఫలితాలు వచ్చే విధంగా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు లేనినా తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సబ్బాతి సుమిత్రా దేవి, మహమ్మద్ సాదిక్ పాషా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తూకారం రాథోడ్, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా మైనార్టీ అధికారి అరుణ, లేబర్ ఆఫీసర్ నాగరాజు, డిపిఓ నవిన్, డిసిపివో హరి కుమారి, పోలీస్ శాఖ నుండి షీటీం యస్ఐ రమాదేవి, ఇతర జిల్లా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి సులబ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**చట్టబద్ధ హక్కులను సౌకర్యాలను అమలుచేయాలి**

**ఐఎఫ్టియు ఆధ్వర్యంలో సింగరేణి జిఎంకు అందించిన వినతి పత్రం**



**కొత్తగూడెం సింగరేణి, జూలై 16 (తెలంగాణ వాణి)**
ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి పరిధిలోగల సులబ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, చట్టబద్ధ హక్కులను సౌకర్యాలను కల్పించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఏం సంజీవ్, ఉపాధ్యక్షులు మల్లికార్జున రావు డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు కొత్తగూడెం ఏరియా సింగరేణి ఇన్చార్జి జిఎం ఏం నరసింహారావు కి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి పరిసర ప్రాంతాలలో పర్మినెంట్ కార్మికుల ఇతర ప్రజల అవసరాల కొరకు సింగరేణి యాజమాన్యం పరిశుభ్రత ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని సింగరేణి యజమాన్యం సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థకు అప్పగించడం జరిగిందని తెలిపారు. ఈ సులబ్ కాంప్లెక్స్ లలో గత కొన్ని దశాబ్దాల కాలంగా కార్మికులు వెట్టిచాకిరి చేస్తూనే ఉన్నారని,వారికి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం లేదని ఆరోపించారు. అంతేగాక ఆయా కార్మికులకు బ్యాంకు ద్వారా ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే చట్టపరంగా ఈఎస్ఐ, ఈపీఎఫ్ 8.33 బోనస్ సౌకర్యం కల్పించాలని,గత 32 నెలల పెండింగ్లో ఉన్న డిఏ బకాయిలు చెల్లించాలన్నారు. జీవో ప్రకారం ప్రతి నెల ఒకటో తారీకున వేతనాలు చెల్లించాలని, సులభ కార్మికుల ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబానికి రు.20 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. సులబ్ కాంప్లెక్స్‌లో పరికరాలను ఇవ్వాలని, ఇలాంటివేవీ ఇవ్వకుండా కనీస వసతులు కల్పించకుండా వారితో వెట్టిచాకిరి చేయించుకుంటూ శ్రమదోపిడి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని నెలలుగా జీతాలు పెండింగ్లో ఉంటే అడిగితే రేపు మాపు అంటూ ఆఫీసులో చుట్టూ, అధికారుల చుట్టూ తిప్పుకుంటున్నారని ఆరోపిం చారు. అయితే పరిష్కార మార్గం చూపించే విధంగా లేదని,కావున సోషల్ ఆర్గనైజేషన్ పేరుతో శ్రమ దోపిడీ చేస్తున్న సులభ్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నాం. అనంతరం జిఎం నరసింహారావు మాట్లాడుతూ ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈనెల 17న సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు జరిగే భారీ ధర్నాను, ప్రదర్శనను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి రామలక్ష్మి కనకరాజు వెంకన్న రాజు లక్ష్మి పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**తీవ్రంగా ఖండించిన**

**మాజీ మంత్రి వనమా, బిఆర్ఎస్ నేత రాఘువేంద్రరావు**






**కొత్తగూడెం, జూలై 16 (తెలంగాణ వాణి)**
బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించి తలపెట్టిన సీతారామ ప్రాజెక్టు పనులను పరిశీలించేందుకు రాష్ట్ర మంత్రులు పర్యటన సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను అరెస్టు చేయడం సరైంది కాదని మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు, ఆ పార్టీ సీనియర్ నాయకులు వనమా రాఘువేంద్రరావు ఒక సంయుక్త ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఉప ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన చలో మణుగూరు పిలుపుకు భయపడి రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి అక్రమ చర్యలు పాల్పడిం దని వ్యాఖ్యానించారు. అయితే కొత్తగూడెం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ ల లో నిర్బంధించడాన్ని బీఆర్ఎస్ మాజీ మంత్రి వర్యులు వనమా, రాష్ట్ర నాయకులు వనమా రాఘువేందర్ తీవ్రంగా ఖండించారు. పోలీసుల చర్య ప్రజాస్వామ్యాన్ని అవమానించేలా ఉందని వారు వ్యాఖ్యానించారు. అంతేగాక ప్రతిపక్ష నాయకుల గొంతులను పోలీసులను అడ్డం పెట్టుకుని అణచివేయాలనే ప్రయత్నాలు ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సమాజంలో ప్రశ్నించే వారిని భయపెట్టడానికి... పోలీసులు చేసే ఇలాంటి చర్యలు ప్రతిపక్ష నాయకుల్లో మరింత కసిని పెంచుతాయని వారు పేర్కొన్నారు. తక్షణమే పోలీసులు ఇలాంటి అరెస్టులు ఆపాలని, ఇప్పటికే అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# అంగన్వాడీ టీచర్ నియామకాలలో పారదర్శకత పాటించాలి

**డబ్బులు దండుకునేందుకు ప్రయత్నిస్తున్న అధికార పార్టీ నాయకులు!?**

**బీజేపీ నేత పానిశెట్టి వెంకటేశ్వర్లు**



**కొత్తగూడెం, జూలై 16 (తెలంగాణ వాణి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం అండ్ మండలంలో ఇటీవల ప్రకటించిన 29 అంగన్వాడీ టీచర్ పోస్టుల నియామకాలను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని బీజేపీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా, జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో డీఆర్ఓ పద్మావతికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో అంగన్వాడీ టీచర్ పోస్టులు ఇప్పిస్తామని కొందరు అధికార పార్టీకి చెందిన వ్యక్తులు మంత్రి పేరు చెప్పి అభ్యర్థుల నుంచి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు దృష్టి సారించి, నియామక ప్రక్రియను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని కోరారు. ఈ నెల 18వ తేదీ తరువాత నిర్వహించనున్న అంగన్వాడీ టీచర్ పోస్టుల ఇంటర్వ్యూలను అర్హత, మెరిట్, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాత్రమే నిర్వహించి, రాజకీయ లేదా ఇతర అనుచిత జోక్యాలకు అవకాశం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అవినీతి లేదా అక్రమాలకు ఎలాంటి తావులేకుండా పూర్తి పారదర్శకతతో నియామక ప్రక్రియను నిర్వహించి, అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భూక్యా మోహన్,మాదారపు లక్ష్మణ్ , నాగేంద్ర బాబు,భట్టు అశోక్ లు పాల్గొన్నారు.

# రాయిచేడ్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**- కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**



**ఉప్పునుంతల, జూలై 16 (తెలంగాణ వాణి):**
ఉప్పునుంతల మండలంలోని రాయిచేడ్ గ్రామంలో తొలి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ గురువారం పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడి పనుల పురోగతి, ప్రభుత్వ సహాయం, ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను సక్రమంగా వినియోగించి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. పునాది నుంచి పైకప్పు వరకు ప్రతి దశలో నాణ్యత పాటించాలని, నిర్మాణ సామగ్రి ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సాంకేతిక లేదా పరిపాలనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించి పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, లబ్ధిదారులు కూడా ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో యాదగిరి, గ్రామ సర్పంచ్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మరువలేని గాయం కారంచేడు ఘటన

**కుల అహంకారానికి బలైన మానవత్వం**

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన గౌరవం కల్పించినప్పటికీ, కుల వివక్ష నీడలో చోటుచేసుకున్న కొన్ని సంఘటనలు దేశ మనస్సాక్షిని ఇప్పటికీ కలచివేస్తూనే ఉన్నాయి. అలాంటి విషాద ఘటనల్లో 1985 జూలై 17న ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా కారంచేడు గ్రామంలో జరిగిన దళితులపై దాడి అత్యంత విషాదకరమైనది. చిన్న వివాదం క్షణాల్లో కుల విద్వేషానికి రూపాంతరం చెంది, అమాయకుల ప్రాణాలను బలితీసుకుంది. అనేక కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. భయం, వేదన, అవమానం కలగలిసి ఒక గ్రామ చరిత్రనే మార్చేశాయి. ఈ ఘటన కేవలం ఒక గ్రామంలో జరిగిన ఘర్షణ కాదు. సమాజంలో పాతుకుపోయిన అసమానతలకు అద్దం పట్టిన సంఘటన. కారంచేడు తర్వాత దళిత హక్కులు, సామాజిక న్యాయం, చట్టపరమైన రక్షణపై దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. బాధితులకు న్యాయం చేయాలని ప్రజాసంఘాలు, మానవ హక్కుల సంస్థలు, సామాజిక ఉద్యమాలు స్వరం వినిపించాయి. ఈ ఘటన అనంతర కాలంలో కులహింసను అరికట్టేందుకు చట్టాల అమలు, సామాజిక చైతన్యం అవసరంపై మరింత దృష్టి సారించబడింది. అయితే దశాబ్దాలు గడిచినా దేశంలోని పలు ప్రాంతాల్లో కుల వివక్ష, సామాజిక బహిష్కరణ, హింసాత్మక ఘటనలు అప్పుడప్పుడు వెలుగుచూస్తూనే ఉన్నాయి. ఇది కేవలం చట్టాలతోనే పరిష్కరించలేని సమస్య. విద్య, సామాజిక చైతన్యం, పరస్పర గౌరవం, రాజ్యాంగ విలువల పట్ల నిబద్ధత పెరిగినప్పుడే శాశ్వత మార్పు సాధ్యమవుతుంది. కారంచేడు మనకు చెప్పే ప్రధాన పాఠం ఒక్కటేమనిషి విలువ కులంతో కాదు, మానవత్వంతో నిర్ణయించబడాలి. సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం అనే రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి పౌరుడు ఆచరణలో పెట్టినప్పుడే ఇలాంటి విషాదాలకు శాశ్వత ముగింపు పలకగలం. కారంచేడు ఘటనను స్మరించుకోవడం అంటే గతాన్ని గుర్తు చేసుకోవడం మాత్రమే కాదు. భవిష్యత్తులో అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సామాజిక బాధ్యతను గుర్తుచేసుకోవడం కూడా. ప్రజాస్వామ్యంలో ప్రతి వ్యక్తి గౌరవంగా, భయరహితంగా జీవించే హక్కు కలిగి ఉన్నాడు. ఆ హక్కును కాపాడటం సమాజం, ప్రభుత్వం, ప్రతి పౌరుడి ఉమ్మడి బాధ్యత అన్నది అందరు గుర్తు ఉంచుకోవాల్సిన విషయం.



వ్యాసకర్త
సీనియర్ రిపోర్టర్
అఫ్జల్ పఠాన్9703247143

# నాణ్యతలో రాజీ వద్దు

**ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి**

**ప్రతి వారం స్పష్టమైన పురోగతి కనిపించాలి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**





**అచ్చంపేట, జూలై 16 (తెలంగాణ వాణి)**
అచ్చంపేట నియోజకవర్గ విద్యార్థులకు ఆధునిక విద్యా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ గురువారం ఉప్పునుంతల మండలం రాయిచేడ్ గ్రామంలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, ఎదురవుతున్న సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ప్రభుత్వం ఆమోదించిన డిజైన్, సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం కొనసాగుతున్న బేస్‌మెంట్ పనులను వేగవంతం చేసి, ప్రతి వారం పనుల్లో స్పష్టమైన పురోగతి కనిపించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, సిమెంట్, స్టీల్, కాంక్రీట్ వంటి నిర్మాణ సామగ్రి నాణ్యతను నిరంతరం పరీక్షిస్తూ ఇంజినీరింగ్ ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నిర్మాణ ప్రాంగణంలో భద్రతా చర్యలను కూడా కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆధునిక తరగతి గదులు, వసతి గృహాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు తదితర సౌకర్యాలతో కూడిన సమగ్ర విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు ఈ పాఠశాల నిర్మాణం చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని, పురోగతిని నిరంతరం సమీక్షిస్తామని, అలసత్వం ప్రదర్శించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఈడబ్ల్యూఐడీసీ ఈఈ, అచ్చంపేట ఆర్డీవో యాదగిరి, ఇంజినీరింగ్ అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలి: కలెక్టర్



**నాగర్‌కర్నూల్, జూలై 16 (తెలంగాణ వాణి):**
ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే మూలస్తంభమని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పిలుపునిచ్చారు. బల్మూరు మండలం కొండనాగుల గ్రామంలోని 216వ పోలింగ్ కేంద్రాన్ని గురువారం సందర్శించిన ఆయన, బీఎల్ఓ నిర్వహిస్తున్న ఓటరు నమోదు, ఆన్‌లైన్ ధృవీకరణ ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఓటరు వివరాలు, అవసరమైన పత్రాలు సమర్పించని వారి పేర్లు ఓటరు జాబితాలో కొనసాగింపులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రతి ఓటరు ముందుగానే నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించినట్లు వెల్లడించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా ఈ ప్రక్రియకు దూరం కాకుండా అధికారులు, బీఎల్ఓలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.